# బీఆర్‌ఎస్‌తోనే మునుగోడు అభివృద్ధి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- గట్టుప్పల్ మండలంలో విస్తృత ప్రచారం
- రాజగోపాల్‌రెడ్డికి మరోసారి బుద్ధి చెప్పాలని పిలుపు

గటుప్పల్, నవంబర్ 22: బీఆర్‌ఎస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని శేరు గూడెం, కమ్మగూడెం, తేరట్‌పల్లి, గటుప్పల్ మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు డప్పు చప్పుళ్లు, బోనాలు, కోలాటాలతో మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో నాయకులు కాదు ప్రజలే గెలుస్తారన్నారు. ప్రజాసంక్షేమంలో రైతుంధు, రైతుబీమా,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిటు, ఆసరా పెన్షన్లు లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందన్నారు. ఎక్కడి నుంచో వచ్చి పార్టీలు మారి మాయ మాటలు చెప్పి డబ్బు వెదజల్లి గెలుస్తానని, చూస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు మరోసారి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయన డబ్బులకు అమ్ముడు పోయి డబ్బులకు రాజీనామా చేసింది తప్ప తాను రాజీనామా చేస్తూనే నియోజకవర్గానికి నిధులు వచ్చాయని అనడం సిగ్గుచేటు అన్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి ఖాయం మన్నారు. ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను మరోసారి దీవిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి , జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచులు వీరమళ్ల శ్రీశైలం, ఈడెం రోజా, పంకర్ల పద్మానర్సింహ, ఎంపీటీసీలు గోరిగె సత్తయ్య, అవ్వారి గీతాశ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్, మాజీ జడ్పీటీసీ నామిని గోపాల్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఈడెం కైలాసం, ఆయా గ్రామా శాఖ అధ్యక్షులు బండారు చంద్రయ్య, పంకర్ల యాదయ్య బీఆర్‌ఎస్ నాయకులు బొడిగె వెంకటేశం, పంకర్ల శివరాజ్ యాదవ్, ముడిగె మురళి పాల్గొన్నారు.



గట్టుప్పల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, బీఆర్‌ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి



శేరుగూడెంలో బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, పాల్గొన్న ప్రజలు

# మంత్రి కేటీఆర్ రోడ్ షో సక్సెస్

- చౌటుప్పల్ గులాబీమయం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత



నేషనల్ హైవేపై నృత్యం చేసుకుంటూ రోడ్ షోకు వస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

చౌటుప్పల్, నవంబర్ 22 : చౌటుప్పల్‌లో ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ బుధవారం నిర్వహించిన రోడ్ షో విజయవంతమైంది. మండలవ్యాప్తంగా 20 వేల మంది బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. ఎక్కడ చూసినా జన ప్రవాహం కనిపించింది. మంత్రి కేటీఆర్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి వ్యాయామ కళాశాలలో హెలికాప్టర్‌లో దిగారు. ఆటపాటలతో డీజే సౌండ్లు, పటాకులు కాలుస్తూ, పూలవర్షం తో చిన్నకొండూర్ రోడ్డులో నిర్వహించే రోడ్‌షో వరకు స్వాగతం పలికారు. అంతేకాకుండా ఈ రోడ్‌షోలో యువత తెలంగాణ ధూందాం ఆటపాటలతో హోరెత్తించారు. రోడ్ షోకు అనుకున్న దానికన్నా మించి ప్రజలు తరలిరావడంతో గులాబీ దళంలో జోష్ పెరిగింది. యువత, మధ్య వయస్సు మహిళలు అధికంగా ఉన్నారు.

## దారులన్నీ గులాబీమయం

చౌటుప్పల్‌రూరల్: మంత్రి కేటీఆర్ రోడ్ షో సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు గులాబీ జెండాలతో ర్యాలీగా రావడంతో గ్రామాల్లో రోడ్లు అన్ని గులాబీమయమయ్యాయి. జాతీయ రహదారిపై కార్యకర్తల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు,కార్యకర్తలు బుధవారం లెంకలపల్లి ఎన్నికల ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ ఏర్పుల అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రేనుకుంట్ల నరేందర్, పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా ప్రచారం

నాంపల్లి, నవంబర్ 22: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం వివిధ మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ, కోడలు స్రవంతి, కుమార్తె రమ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెడుతూ మునుగోడు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నక్క రవీందర్, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, నక్క శేఖర్, కోరె ప్రమీల, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్నె యాదయ్య, గౌరీ కిరణ్, గంజి సంజీవ, కామిశెట్టి పాండు, పూల చక్రి, పంగ కొండయ్య, నాంపల్లి హన్మంతు, నాంపల్లి సంజీవ, గాదెపాక వేలాద్రి, నాంపల్లి సత్తయ్య, ఎదుళ్ల యాదగిరి, కర్నాటి మహాత్మా, పల్ల పర్వత రెడ్డి, కస్తూరి రాము, జైపాల్ రెడ్డి ఉన్నారు.



నాంపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ, కోడలు స్రవంతి, కూతురు రమ్య

## మర్రిగూడలో..

మర్రిగూడ : బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సర్పంచ్ నల్ల యాదయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని తూర్పుతండాలో గడప గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు.కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పొనుగోటి విజయరామారావు, నాయకులు కొల్కులపల్లి యా దయ్య, పగడాల రఘు, గ్యార యాదయ్య,నల్ల శేఖర్, గ్యార నగేశ్, పగడాల శ్రీశైలం, ఆంబోతు భీంజీ నాయక్, రాచకొండ యాదయ్య, గ్యార దినేశ్, తరుణ్ నాయక్, ఆరిఫ్ పాల్గొన్నారు.



మర్రిగూడ : తూర్పు తండాలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ నల్ల యాదయ్య,బీఆర్‌ఎస్ నాయకులు


## FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : Prabhakar Reddy Koosukuntla, H.No:10-9, Lingavarigudem, Majira-sarvel, Sarvel, Narayanpur (Mdl.), Yadadri Bhuvangiri Dist-508253

Name of political party : BHARAT RASHTRA SAMITHI

Name of Election : GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023

Name of Constituency : 93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY

1. PRABHAKAR REDDY KOOSUKUNTLA a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Spl.Magistrate, Hayathnagar, Hayathnagar, Ranga Reddy District | FIR No:534/11, Police Station Hayathnagar CC no. 110/2015 | Pending | U/s. 341, 427 and 188 IPC Allegations of Wrongful Confinement, Trespass and disobedience of an order duly promulgated by a public servant during Telangana Agitation |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of the Court | Case No and dated | Name of Court & date(s) of Order(s) | Description of Offence(s) & Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | XIV Metropolitan Magistrate, Cyberabad | CCNo:1941/2009 Cheque Dishonoured | 18.09.2012 | Simple imprisonment for one month. Appeal has been CRL RP No:100/2012 on the file of II ADJ, RR Dist Both Parties Compromised in Lokadalath and the appeal was allowed and disposed by acquitting the appellant |